01ATP27F_01ATP27F.qxd 27-02-2026 PM 11:22 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 28 ఫిబ్రవరి 2026 పేజీలు : 04


# పక్కా ఇంటి నిర్మాణాలపై సమగ్ర విచారణకు కాలవ డిమాండ్

**అనంతపురం, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త బ్యూరో)**



వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన పక్కా ఇంటి నిర్మాణాల్లో అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. పేదల సొమ్ము తిన్న పెద్దల బాగోతాలు బయటపెట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం పక్కా ఇంటి నిర్మాణాలపై ఆయన మాట్లాడుతూ... స్వర్గీయ ఎన్టీఆర్ కలల రూపం, ముఖ్యమంత్రి చంద్రబాబుఆదర్శనీయమైన కార్యక్రమాన్ని వైకాపా నేతలు కుంభకోణాల మయం చేశారని విరుచుకుపడ్డారు. బడుగు జీవులు కూడా బహుళ అంతస్తుల్లో జీవించాలనే కలలను సకారం చేయాలనే లక్ష్యంతో 2014 19 మధ్యన చంద్రబాబు ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి దేశానికి ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం 2019వరకు పూర్తయిన 2.26 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా పేదలఆశలను నిర్వీర్యం చేసిందన్నారు. లబ్ధిదారులకు నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో జగనన్న కాలనీలు నిర్మించి వేలకోట్ల రూపాయల దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. ఒక్క అనంతపురం జిల్లాలోని 374 కాలనీలో 65480 ప్లాట్లు ఏర్పాటు చేసి 33643 ఇల్లు ప్రారంభించారన్నారు. ఇందులో 16901 ఇళ్లను పూర్తిచేయగా కేవలం 4361 కుటుంబాలు మాత్రమే కాపురాలు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయన్నారు. అయితే వాస్తవాలు మరింత తక్కువగా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. నేటికీ 70 నుంచి 80 ఖాళీగా మిగిలిపోయాయన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో రూ.7500కోట్లు ఇంటి స్థలాల కొనుగోలుపై వెచ్చించారన్నారు. అలాగే ఇంటి నిర్మాణాల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చులు కలిపి సుమారు రూ.15వేలకోట్లు నిరర్థక ఆస్తులుగా మిగిలిపోయాయన్నారు. కొందరు ఆపార్టీ నేతలు దళారీల, కాంట్రాక్టర్ల అవతారమెత్తి ప్రభుత్వ సొమ్మును నిలువునా దోపిడీ చేశారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన పక్కా ఇళ్లకు చెల్లించాల్సిన డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు. రాజకీయ కక్షతో పేదలకు శాశ్వతంగా గృహ వసతి దూరంచేసిన దుర్మార్గప్రభుత్వంపై విచారణ చేపట్టి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఎడాది గృహ నిర్మాణానికి బడ్జెట్లో కూటమి ప్రభుత్వం రూ.6,357 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఇప్పటివరకు సుమారు మూడు లక్షల ఇళ్లను ప్రారంభించారని, ఉగాది నాటికి మరో 5 లక్షల ఇళ్లను ప్రారంభానికి సిద్ధం చేస్తుండటం శుభ పరిణామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద చేపట్టిన ఇళ్లకు తొమ్మిది వందల కోట్ల బకాయిలను చెల్లించాల్సి ఉందన్నారు. గత బకాయిల చెల్లింపు పై నిర్ణయం తీసుకుంటూనే ఇప్పటివరకు ఇంటి నిర్మాణాలు చేపట్టని వాటిని రద్దుచేసి, వాటి స్థానంలో అర్హులైన వారికి పక్కా ఇల్లు మంజూరు చేయాలని కాలవ విజ్ఞప్తి చేశారు.

# మీ మున్సిపాలిటీ భేష్ ప్రభాకర్

## - జె.సి ప్రభాకర్‌రెడ్డిని ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు




ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అభివృద్ధి పనులను వివరిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నమూనాను మంత్రి లోకేష్‌కు అందచేస్తున్న జె.సి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మీ మున్సిపాలిటీ భేష్ ప్రభాకర్ అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిని ప్రశంసించారు. తాడిపత్రి మున్సిపాలిటీలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటి శాఖామంత్రి నారా లోకేష్‌లను శుక్రవారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి కలిసి వివరించడంతో శభాష్ ప్రభాకర్ అంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. తాడిపత్రి మున్సిపాలిటీలో దాదాపు 6 ఎకరాల విస్తీర్ణంలో 4.5 కోట్ల రూపాయల మున్సిపాలిటీ సొంత నిధులతో ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు ఈ నెల 20వతేదీన భూమిపూజ చేశారు. దీంతో పాటు అండర్‌డ్రైనేజి మురుగునీటి వ్యవస్థ ద్వారా వచ్చిన నీటిని శుద్ధి చేసి అర్జాస్ స్టీల్ ప్లాంట్‌కు విక్రయించేందుకు ఒప్పందం చేసుకున్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ వల్ల ప్రతి నెలా దాదాపు 22 లక్షల రూపాయలు మున్సిపాలిటీకి విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని హిందూ స్మశానవాటికలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రికి జె.సి ప్రభాకర్‌రెడ్డి తెలియచేశారు. దాదాపు 40 కోట్ల రూపాయలతో అధునాతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కూడా భూమిపూజ చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లకు వివరించడంతో వారు జె.సిని అభినందించారు. అనంతరం దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి పెద్దపప్పూరు మండలంలోని అశ్వత్థనారాయణస్వామి ఆలయం అభివృద్ధి కోసం 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరడంతో త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సచివాలయంలో న్యాయశాఖామంత్రి ఫరూక్, జెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆర్టీసి చైర్మన్ నారాయణరావులతో జె.సి కలిసి రాష్ట్రంలో జరుగుతున్న పలు విషయాలపై చర్చించారు.

# గుంతకల్లు రైల్వే నాన్‌ఇంటర్‌లాకింగ్ (ఎన్.ఐ) పనులు పరిశీలన

## రైల్వే భద్రతా కమిషనర్ మాధవి

**గుంతకల్ రైల్వే ఫిబ్రవరి 27: ప్రభాత వార్త**

గుంతకల్ రైల్వే డివిజన్‌లో ధర్మవరం వద్ద కొత్తగా ప్రారంభించిన ఫేజ్ 3 యార్డ్ రీమోడలింగ్ మరియు నాన్‌ఇంటర్‌లాకింగ్ (ఎన్.ఐ) పనులను సికింద్రాబాద్ రైల్వే భద్రతా కమిషనర్ మాధవి పరిశీలించారు. వీరితో పాటు గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర శేఖర్ గుప్తా పాల్గొన్నారు. ధర్మవరం సీఆర్ఎస్ రీలే గదిని సందర్శించి సిగ్నలింగ్ వ్యవస్థలను సమీక్షించి, నిర్దేశిత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిర్ధారించారు. అదనంగా ధర్మవరం మరియు గుంతకల్ మధ్య విండో ట్రైలింగ్ పరిశీలన నిర్వహించి పట్టాల పనితీరును అంచనా వేశారు. ముఖ్యమైన భద్రతా మౌలిక వసతులను సమీక్షించి, మరింత మెరుగుదల అవసరమైన ప్రాంతాలను గుర్తించారు. ట్రాక్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్‌హాన్స్‌మెంట్. ట్రాక్ జియోమెట్రీ, సున్నితమైన ప్రాంతాల పరిస్థితి మరియు మొత్తం నిర్వహణ ప్ర మాణాలపై ప్రత్యేక దృష్టి సారి ంచారు. రైళ్లను సురక్షితంగా మరియు సమర్థవం తంగా నడపడం కోసం చర్యలు తీసు కున్నారు.



సికింద్రాబాద్ రైల్వే భద్రతా కమిషనర్ మాధవి పరిశీలన

వీరితో పాటు డివిజన్ అధికారులు డిఎన్ మణికంఠ, డి వో యం పూర్ణచంద్రరావు, సీనియర్ డిఎస్టి చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేద్దాం

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్




జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, కార్యక్రమానికి హాజరైన బిజెపి శ్రేణులు

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

గ్రామస్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేద్దామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్ పేర్కొన్నారు. నగరంలోని ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 944 మండలాల్లో ప్రశిక్షణ మండల మహాభియాన్ కార్యక్రమాల్లో భాగంగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సంస్థాగత శిక్షణతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను శిక్షణలో వివరించి క్షేత్రస్థాయికి వాటిని తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాంకీబాత్ కార్యక్రమాలను వీక్షించేందుకు ఏర్పాటు చేయడమే కాకుండా వాటిపై విద్యార్థులకు పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. దీంతోపాటు జనవారధి వేదికగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు బిజెపి కృషి చేస్తోందన్నారు. ప్రతి కార్యకర్త ప్రశిక్షణ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేయాలని ఆయన దిశ నిర్దేశం చేశారు. రాబోవు రోజుల్లో బిజెపి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడమే శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్ర నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, కాపురామచంద్రారెడ్డి, సందిరెడ్డి శ్రీనివాసులు, గుడిసె దేవానంద్, మహ్మద్ రఫీ, జిల్లా మీడియా ఇన్‌చార్జ్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కలిసికట్టుగా పని చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



సమావేశంలో పాల్గొన్న శిశు సంక్షేమ, వైద్యాధికారులు

**అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

జిల్లాలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, మెడికల్ అండ్ హెల్త్ శాఖల సమీక్షను, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ, జిల్లాస్థాయి మిషన్ శక్తి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పీహెచ్సీ, అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఐఈసి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. వచ్చే ఆగస్టు వరకు ఐఈసి కార్యక్రమాలు చేపట్టాలని, అంగన్వాడి కేంద్రాల పరిధిలో, పిహెచ్సి ప్రాంతాల పరిధిలో డాక్టర్లు, సిడిపిఓలు ప్రణాళిక రూపొందించుకొని కార్యక్రమాలు చేయాలని, ఇందుకు అడ్మినిస్ట్రేషన్ నుంచి సహకారం కూడా అందిస్తామన్నారు. జిల్లాలో 11 సిడిపిఓ ప్రాజెక్టులు ఉండగా, ఎక్కడ గ్రామసభలు నిర్వహించాలి, ఇందులో ఎవరిని భాగస్వామ్యం చేయాలి అనేదానిపై ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులు సహకారం కూడా అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ వర్కర్లు, సీడీపీఓలు, మెడికల్ అధికారులు, సూపర్వైజర్లు అందరూ అవగాహన కల్పించడంపై ప్రణాళిక తయారు చేయాలన్నారు. వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలు, అతి తక్కువ బరువు ఉన్నవారు ప్రతి ఒక్క చిన్నారిపై దృష్టి పెట్టాలన్నారు. ఐఈసి కార్యక్రమాలు ఇంటింటికి 100 శాతం చేయించాలని, క్షేత్రస్థాయిలో మార్పు రావాలని, అంగన్వాడీ వర్కర్స్, ఆశ, ఏఎన్ఎంలు అవగాహన కల్పించడం చేయాలన్నారు. జిల్లాలోని ఐసిడిఎస్ పరిధిలో జిల్లాలో అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు, డిసిపియు స్టాఫ్, ఎస్ఎస్ఏ స్టాఫ్, చిల్డ్రన్ హోమ్, చైల్డ్ హెల్ప్ లైన్, డొమెస్టిక్ వయోలెన్స్ సెల్, వన్ స్టాప్ సెంటర్ లలో ఖాళీల భర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని చోట్ల తాగునీరు కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా అసాధారణమైన వ్యాధులు వస్తే ఉన్నతాధికారులకు తెలపాలన్నారు. క్లీన్లినెస్ కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని చేపట్టాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు జరగకుండా చూడాలన్నారు. అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి ఎం.శ్రీదేవి, డిసిఓ అరుణకుమారి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్, డీఈవో ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిసిపిఓ మంజునాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస గౌస్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, సిడిపివోలు, సూపర్వైజర్లు, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా లంకాదహన మహోత్సవం

## -ప్రారంభించి గవిమఠం ఉత్తరాధికారి, సహాయ కమీషనర్ -అశ్వవాహనంపై విహరించిన చంద్రమౌళీశ్వరస్వామి

## -ఆకాశంలో కనువిందు చేసిన బాణాసంచా రంగుల హరివిల్లులు -లక్ష మందికిపైగానే తరలివచ్చిన భక్తజనంతో కిక్కిరిసిన మఠం



చంద్రమౌళీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం




లంకాదహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉత్తరాధికారి కరిబసవరాజేంద్ర మహాస్వామి, కళ్యాణిస్వామి, సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ , అశ్వవాహనంపై విహరిస్తున్న చంద్రమౌళీశ్వరుడు

**ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ ఏకాదశి శుక్రవారం రాత్రి లంకాదహన మహోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. చంద్రమౌళీశ్వరస్వామి వారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి అశ్వవాహనంపై కొలువుదీర్చిన అనంతరం గవిమఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవ రాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ గజలక్ష్మి ముందు వరకు ఊరేగింపు నిర్వహించి లంకాదహన ప్రదేశానికి చేర్చారు. ఉత్తరాధికారి కరిబసవరాజేంద్ర స్వామి, సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ కలిసి లంకాదహన మహోత్సవ కార్యక్రమాన్ని బాణాసంచా వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. రాత్రి 8.09 గంటల సమయంలో ప్రారంభమైన లంకాదహన కార్యక్రమం దాదాపు అర గంటపాటు నేత్రపర్వంగా కొనసాగింది. వివిధ రకాల బాణాసంచాను భక్తుల, వీక్షకుల కేరింతలు, హర్షధ్వానాల నడుమ పేల్చారు. కళ్లు మిరమిట్లుగొలిపే కాంతులతో ఆకాశంలో బాణాసంచా పేలుళ్లతో రంగు రంగుల హరివిల్లులు ఏర్పడగా నడుస్తుండగా మఠానికి ఎదురుగా వున్న ఎదురు బసవన్న గుడి వాటిని తిలకించిన భక్తులు మంత్రముగ్ధులవుతూ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అగ్నిమాపక శాఖ అధికారి భీమలింగయ్య సిబ్బందితో అగ్నిమాపక వాహనాన్ని సిద్ధంగా ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అనంతరం సరస్వతి నాట్య కళామండలిచే సత్యహరిశ్చంద్ర నాటకం జరుగగా అందరినీ ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో వివిధ ఆలయాల కార్య నిర్వహణ అధికారులు అంగదాల క్రిష్ణయ్య, బి.విజయ్‌కుమార్, సాకే రమేష్‌బాబు, ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి, జిల్లా ఏసీ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రామ తులసి, పోలీస్‌కమ్యూనికేషన్స్ ఎస్ఐపాటిల్ రాజశేఖర్, గవిమఠంఏజెంట్ పి.రాజన్నగౌడ్, అర్చకులు విరుపాక్షి స్వామి, వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు పి.నిరంజన్‌గౌడ్, పాల్తూరు శంకర్, మఠం సిబ్బంది నారాయణ స్వామి, గోపీనాథ్, మధు, వెంకటేష్, కరిబసి, రఘు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.



బాణాసంచా పేలుళ్ల దృశ్యం

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక



ఫిర్యాదులు స్వీకరిస్తున్న దృశ్యం

**హిందూపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇప్పటికే హిందూపురం మున్సిపాలిటీ, లేపాక్షి, చిలమత్తూరు మండలాలకు ఆయా ప్రాంతాల్లో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించగా తాజాగా హిందూపురం మండలం పరిధిలోని గ్రామ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా రెవెన్యూ, మండల పరిషత్, హౌసింగ్, విద్యుత్ తదితర ప్రభుత్వ విభాగాల అధికారులు హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించగా వివిధ సమస్యలపై 46 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో సగానికి పైగా రెవెన్యూ విభాగానికి చెందినవి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ సర్వేలో భారీగా జరిగిన తప్పులను సరిదిద్దాలని చెర్లోపల్లి, బాలంపల్లి రైతులు వేడుకున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రాము, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి, డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్, హౌసింగ్ నారాయణరెడ్డి, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.



హాజరైన నాయకులు, అధికారులు

## నాడు వాగ్దానం ఇచ్చి... నేడు వాతలు పీకుతున్నారు

**- సాగర్ ఘోష...పోస్టర్లు విడుదల**

**- అధికారంలోకి వస్తే రద్దు అన్నారు...నాటి పాలకుల కంటే ఘోరంగా ప్రవర్తిస్తున్నారు**



పోస్టర్లు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

**గోరంట్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

ఏపి సిపిఎస్ఈఎ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నీలం అశోక్, గోరంట్ల మండలం గౌరవాధ్యక్షులు సురేష్‌రాజు, అధ్యక్షులు కొక్కంటి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణల ఆధ్వర్యంలో పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు, గోరంట్ల బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతి చేతుల మీదుగా ఏపి సిపిఎస్ఈఎ సంఘం మార్చి 1న విశాఖ సాగర తీరంలో తలపెట్టిన సాగర ఘోష బహిరంగ సభ కార్యక్రమ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తామని పదేపదే నమ్మబలికి సిపిఎస్ కంటే ఘోరమైన జిపిఎస్ అనే కొత్త పథకాన్ని తమమీద రుద్ది గత ప్రభుత్వం మోసం చేసిందని, అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సిపిఎస్ అంశంపైన ఉద్యోగులకు అనుకూలమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పి కాలయాపన చేస్తోందన్నారు. ఒక్క డిఏ మాత్రం ప్రకటించిందని ప్రస్తుతం విడుదల చేసిన డిఏ బకాయిలు ఎప్పుడు ఉద్యోగుల ఖాతాల్లో జమ అవుతాయో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొందని, ఇక పిఆర్‌సి ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల సిపిఎస్ ఉద్యోగులందరూ మరల మునుపటి స్థాయిలో మన ఆర్థిక హక్కులకై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులందరూ ముందు ముందు చైతన్యవంతంగా ఐకమత్యంగా ఉద్యమస్ఫూర్తితో ముందుకెళ్లాలని తెలియజేశారు. అలాగే మార్చి 1న జరగబోయే సాగర ఘోష కార్యక్రమానికి ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులందరూ సంపూర్ణ మద్దతు తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండలం గురుచైతన్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు రాధార మణ, ఆర్థిక కార్యదర్శి రవీంద్ర, మండల సిపిఎస్ నాయకులు మరియు ఉపాధ్యాయులు నాగభూషణ, పిడి రేఖ, జ్యోతి, కవిత, క్రిష్టప్ప, నరేష్, సుధాకర్‌రెడ్డి, సలీం, గంగరాజు, ప్రమద, రవి, వేణు, మనోహరాచారి, నాగలీల, సునంద, సంప్రీతిబాయి, కాంతామణి, విజయలక్ష్మి, పాలసముద్రం ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై మున్సిపల్ కమిషనర్ కొరడా..!!

**గుంతకల్లు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై మున్సిపల్ కమిషనర్ ఎం.లక్ష్మీదేవి కొరడా ఝులిపిస్తున్నారు. పలు దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహిస్తూ జరిమానాలు విధిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గోకుల్ కిరాణా దుకాణంపై దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని 10 వేలు జరిమానా విధించారు. స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ప్రజారోగ్యం దృష్ట్యా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. పద్ధతి మార్చుకోకపోతే కేసులు నమోదు చేయించి, దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రధానంగా పట్టణ ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వాడకుండా గుడ్డ సంచులను వినియోగించాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా పట్టణంలో గత కొంతకాలంగా ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. చిరు వ్యాపారుల దగ్గర నుండి హోటల్ యజమానులు, కిరాణా దుకాణాదారులు, మద్యం, మాంసపు దుకాణాల వద్ద యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్ల అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు గతంలో పట్టించుకోకపోవడంతో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు పెరిగిపోయాయి. నూతన కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న లక్ష్మీదేవి ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వరుస దాడులు చేస్తూ ప్లాస్టిక్ కవర్లను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కొంతమంది కమిషనర్‌కు ఫోన్లు చేసి దాడులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. చేసే మంచి పనిని ప్రోత్సహించాల్సింది పోయి ఇలా అడ్డుకోవడమేంటని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.



కిరాణా దుకాణంలో దాడులు నిర్వహిస్తున్న కమిషనర్ లక్ష్మీదేవి

## కుర్లపల్లిలో అదనపు తరగతి గదులు పునఃప్రారంభం

**లేపాక్షి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని కుర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులను హెరిటేజ్ సీఈవో బ్రిజ్ మోహన్, బిజినెస్ డెవలపర్ రాహుల్ త్యాగి, శాంతన్, సంజీవ్‌కు మార్‌లు శుక్రవారం ప్రారంభించారు. హెరిటేజ్ సంస్థ కుర్లపల్లి ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి 24 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. దీంతో



హెరిటేజ్ సంస్థ పునః ప్రారంభించిన పాఠశాల

అదనపు తరగతి గదులతో పాటు టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, కాంపౌండ్ వాల్, మరియు పెయిం టింగ్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. తరగతి గదులను పునఃప్రా రంభించిన అనంతరం వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి హెరిటేజ్ సంస్థ తమ వంతు కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా కుర్లపల్లి పాఠశాలను నవీకరించడంతో పాటు రెండు తరగతి గదులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి చక్కగా చదవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, టిడిపి అధికార ప్రతినిధి ఆనందకుమార్, జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ, నాయకులు సిటీ ఆంజనేయులు, గనిబిపల్లి శివశంకర్, గోవిందు, గంగిరెడ్డి, తెలుగుయువత ఎన్‌బికే మూర్తి, ఎస్‌సి సెల్ నరసింహమూర్తి, జిఎన్ నరసింహులు, ఎస్ఎంసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈవీఎంలతో కాకుండా బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించండి

**- రాయకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కోరిన వైఎస్సార్‌సీపీ**



ఈఆర్‌వో, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి అధ్యక్షతన జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

ఎన్నికలను ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించాలని, వైఎస్సార్‌సీపీ ప్రతినిధులు కోరారు. ఈవీఎంతో కాకుండా బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహిస్తే పారదర్శకంగా ఉంటుందని ఎన్నికల కమిషన్ ఈ మేరకు నిర్ణయం తీసుకోవాలన్నారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం 149-ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, సవరణలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన టీడీపీ, బీజేపీ ప్రతినిధులు మాట్లాడుతూ ఒక వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని అలాంటి వారిని గుర్తించి ఓటర్ల జాబితా నుండి తొలగించాలని కోరారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఎస్ఆర్ఐ 2026 మ్యాపింగ్ జరుగుతున్న తీరు, ఇప్పటివరకు ఎంత శాతం మ్యాపింగ్ చేశారన్న వివరాలను కోరగా ఈఆర్‌వో వాటిని వివరించారు. కొత్తగా పెళ్లైన వారు ఓటరు నమోదు దరఖాస్తులను ఆమోదించుటకు మ్యారేజ్ సర్టిఫికేట్‌లు కాకుండా పెళ్లి ఆహ్వాన పత్రికను అనుమతించాలని సీపీఎం పార్టీ ప్రతినిధి కోరారు. ఫారమ్ 6,7,8 దరఖాస్తులకు సంబంధించిన ఆమోదం పొందిన జాబితాలను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నోటీసు బోర్డుల్లో ప్రచురించాలని జనసేన పార్టీ ప్రతినిధి కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల తహశీలార్లు పాటిల్ భోగనగౌడ్, నరేష్‌కుమార్, అనీల్‌కుమార్, ఉదయ్‌కుమార్, విడపనకల్లు ఆర్ఐ పోతన్న, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్, టీడీపీ నాయకులు ఎన్.విజయ భాస్కర్, పి.రాజేష్, మోపిడి గోవిందు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏ.సి.ఎర్రిస్వామి, ఈడిగ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సోనియా శీనా, సీపీఎం నాయకులు ఎ.రంగారెడ్డి, బీజేపీ నాయకులు యం.హరి ప్రసాద్ చౌదరి, జనసేన పార్టీ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం సేవించి సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి



మృతి చెందిన సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి వీరాంజనేయులు

**గుత్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని ఓ మద్యం దుకాణం సమీపంలో సిఆర్‌పిఎఫ్‌కు చెందిన జవాన్ వీరాంజనేయులు (35) అతిగా మద్యం సేవించి శుక్రవారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సిపిఐ కాలనీలో ఓ వివాహానికి మండలంలోని ఇసురాళ్లపల్లి గ్రామానికి చెందిన ఇరువురు యువకులు తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన వీరాంజనేయులు తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో సిఆర్‌పిఎఫ్ జవానుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన ఈ నెల 16 నుండి మార్చి 4 వరకు సెలవు పెట్టాడు. ఆయన భార్య నాగవేణి స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సిపిఐ కాలనీలో జరిగే వివాహానికి హాజరయ్యారు. శుక్రవారం అతిగా మద్యం సేవించడంతో స్పృహ తప్పి పడిపోయాడు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఒక వివాహం ముగ్గురు ప్రాణాలు తీసిందని ప్రజానీకం అనుకుంటున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రవేశ పరీక్ష మార్చి 8కు వాయిదా

**-బాలికల గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన**

**ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 6,7,8,9,10 తరగతులకు బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం మార్చి 2వ తేదీన జరుగాల్సిన ప్రవేశ పరీక్ష మార్చి 8వ తేదీకు వాయిదా పడిందని గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి మార్చి 8న జరిగే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు హాజరయ్యేలా చూడాలన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- పీఆర్‌సీ కమీషన్ ఏర్పాటుచేసి సీపీఎస్ రద్దు చేయాలి**

**- తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన ఏపీటీఎఫ్ నాయకులు**



ర్యాలీ నిర్వహిస్తున్న ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యా సమస్యలు పరిష్కరించడం లేదని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) కోరింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సాయంత్రం ఏపీటీఎఫ్ నాయకులు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బి.సి.ఓబన్న ఆధ్వర్యంలో ర్యాలీగా మండల తహశీల్దార్ కార్యాలయం చేరుకొని తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2003 జూలై నెల నుంచి రావాల్సిన పీఆర్‌సీపై కమీషన్ ఏర్పాటుచేసి పెండింగ్‌లో ఉన్న డీఏలు మంజూరు చేయాలని, 30శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించి, సీపీఎస్‌ను రద్దు చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలన్నారు. ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని, ఏపీ మోడల స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేయాలని, టెట్‌ను రద్దు చేయాలన్నారు. 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న సరెండర్‌లీవ్ బిల్లులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలపట్ల స్పందించకుంటే దశలవారి పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ యం.శ్రీనివాసులు, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లోకేష్, టి.వేణుగోపాల్, వై.భువనేశ్వ రచౌదరి, బి.నజీర్ అహమ్మద్, సాకే మునిస్వామి, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బి.నారాయణస్వామి, కె.టి.రంగప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.చంద్రశేఖర్, బి.మల్లేష్, ఎ.రాజేష్, ఎ.కృష్ణ, ఎ.నాగిరెడ్డి, కె.నగేష్, డి.పాండురంగ, వెంకటస్వామి, బండారు చంద్రశేఖర్, బి.సుభాషిణి, బి.సురేష్, సీనియర్ నాయకులు మహేశ్వరప్ప, పంపాపతి, జె.నాగరాజు, వనూ న్నరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**గుడిబండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



ప్రిన్సిపాల్ మంజుల

ఎంజెపి గురుకుల జూనియర్ కళాశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి ఎంపిసి,బైపిసి,సిఈసి కోర్సుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడిబండ మండల కేంద్రంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశానికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని దరఖాస్తులు చేసుకోవడానికి మార్చి 4 చివరి తేదీ అని కావున అర్హులైన ఆసక్తి ఉన్న వారు గడువు తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## క్షేత్రస్థాయి సహాయకులు పనులపై ప్రణాళిక సిద్ధం చేసుకోండి

**రొళ్ల ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)**



సమీక్ష నిర్వహించిన దృశ్యం

2026 27 సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించేందుకు క్షేత్రస్థాయి సహాయకులు ప్రణాళిక సిద్ధం చేయాలని రొళ్ల మండల ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి స్థానిక ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. ఈ మేరకు గ్రామాల్లో చేపట్టే పనులపై టెక్నికల్‌అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లుతో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించి చర్చించారు. ప్రధానంగా వేసవిలో వ్యవసాయ పనులు ఉండవనీ ఈనేపథ్యంలో కూలీలు పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తుంటారన్నారు. ఈ వలసలను నివారించి గ్రామీణ ప్రాంతాల్లోనే కూలీలకు పనులు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనుల కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఓబులప్ప, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే పింఛన్ల పంపిణీ

**అగళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

ప్రతి నెలా 1వ తేదిన వృద్దులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పంపిణీ జరుగుతోంది. కానీ 1వ తేది ఆదివారం కావడంతో 28వ తేది శనివారం రోజే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని శాకల అధికారులు, ఎంపిడిఓకార్యాలయం సిబ్బంది, సచివాలయాల కార్యాలయాల సిబ్బంది శనివారం రోజే పెన్షన్లను పంపిణీ చేయడానికి అంతా సిద్ధం చేసుకున్నట్లు ఎంపిడిఓ గంగాధర్ తెలిపారు. పెన్షన్‌దారులు ఈ విషయాన్ని గమనించి ఇంటి వద్దే ఉండి పెన్షన్లు తీసుకోవాలని తెలిపారు.

## సభ్యత్వ నమోదులో బుక్కపట్నం ప్రథమ స్థానంలో ఉండాలి

**బుక్కపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బుక్కపట్నం మండలం ప్రథమ స్థానంలో ఉండాలని ఆ పార్టీ యువ నాయకుడు తోట అనిల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు దేవిశెట్టి సంజీవ రాయుడు, బోయపాటి సాయి, రాయల్ రమణ, నాయిని భాస్కర్, సాదిక్ లతోపాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తోట అనిల్ కుమార్ జనసేన నాయకులు

## బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

బాల్యవివాహాల నిర్మూలనలో అందరం భాగస్వాములు కావాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పుట్టపర్తి ఎంపీడీవో సమావేశపు భవనంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 బాల్య వివాహాల నియమ నిబంధనలు 2023 వీటిపై సత్యసాయి జిల్లా డిసిపిఓ మహేష్ జిల్లావ్యాప్తంగా ఉన్న పురోహితులకు, పాస్టర్లకు, ముస్లిం ఖాజీలకు బాల్య వివాహాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదవుతున్న జిల్లా సత్యసాయి జిల్లా ఒక్కటి అందులో భాగంగానే టీనేజ్ ప్రెగ్నెన్సీ కూడా ఎక్కువ సంఖ్యలో నమోదు కావడం జరుగుతుందని, మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు జరగాలని,పాఠశాలలో కమ్యూనిటీ లెవెల్ లోను అవగాహన సదస్సులు ముఖ్యమంగా పెళ్లిళ్ల జరిపించాలన్న పెళ్లి చేయాలన్న మీ పాత్ర చాలా కీలకంగా ఉంటుందని కావున మీరు పెళ్లి చేసే సమయంలో ఆధార్ కార్డు కాకోకుండా అమ్మాయి యొక్క జనన ధ్రువీకరణ పత్రం ప్రామాణికంగా చేసుకొని వివాహాలు చేయించాలని, అందులో 18 సంవత్సరాలు లోపల అమ్మాయి ఉందంటే ఆ యొక్క కుటుంబానికి బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని దాని వలన జరిగే అనర్థాలను మీరు క్లుప్తంగా తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పురోహితుల సంఘం అధ్యక్షుడిని కాజీల సంఘం పాస్టర్లను సన్మానించారు.

## ప్రయాణికురాలి బ్యాగులోంచి బంగారు నెక్లెస్ చోరీ..!

**- పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధిత మహిళ**

**ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితురాలు సుశీలమ్మ, ఆమె భర్త ఆంజినేయులు

ప్రయాణికురాలి బ్యాగులోంచి రెండు తులాల బంగారు నెక్లెస్ చోరీకు గురైన ఘటన శుక్రవారం ఉరవకొండ పట్టణంలో చోటు చేసుకుంది. బాధితురాలు సుశీలమ్మ పోలీసులకు అందించిన సమాచారం మేరకు వివరాల్లోకి.. వజ్రకరూరు మండలం కమలపాడు గ్రామానికి చెందిన బాధితురాలు సుశీలమ్మ పుట్టినింటి నుండి తెలిసిన వారి కారులో ఉరవకొండకు వచ్చి ఇక్కడ ఆర్టీసీ బస్సులో కూడేరు మండలం గొట్కూరు గ్రామానికి చేరుకొని మెట్టినింటికి వెళ్లింది. ఇంటికి చేరుకున్న తరువాత తన బ్యాగులోని చీరల మధ్య దాచి ఉంచిన నగలను పరిశీలించగా అందులో దాదాపు రెండు తులాల బరువుగల బంగారు నెక్లెస్ ఒకటి కనబడలేదు. దీంతో భర్త ఆంజినేయులుకు విషయం చెప్పి ఆయనతోపాటు ఉరవకొండ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని బంగారు నెక్లెస్ మాయమైన విషయాన్ని పోలీసులకు వివరించింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి ప్రయాణికురాలు సుశీలమ్మ ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకున్నప్పటి నుండి ఎంత సేపు బస్టాండులో ఉంది, బ్యాగులోంచి నగను ఎవరైనా ఎత్తుకెళ్లారా అన్న విషయమై అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలు క్షుణ్ణంగా పరిశీలించగా మహిళ బ్యాగును తెరిచినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీంతో ఉరవకొండ పోలీసులు కూడేరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసుకోవాలని సూచించినట్లు సమాచారం. కాగా బంగారు నగ మాయమైన ఘటనపై పోలీసులు విభిన్న కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మహిళ కమలపాడు నుండి ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్‌కు ఏ వాహనంలో వచ్చింది, అప్పుడు బ్యాగులో నెక్లెస్ ఉందా, ఉంటే ఎవరూ బ్యాగ్ తెరవకుండా ఎలా మాయమైందన్న విషయమై ఆరా తీస్తున్నారు.

## వంతెన నిర్మాణ పనులను పర్యవేక్షించిన కన్వీనర్

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



వంతెన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కన్నెపల్లి గ్రామము వద్ద వేదవతి నదిలో నిర్మిస్తున్న వంతెన నిర్మాణన్ని మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సమీక్షించారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ప్రజలకు అనిల్ నేనే సురేంద్ర బాబు నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నందున ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు నాణ్యత పాటించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సూచించారు అనంతరం కన్నే పల్లి రోడ్డు నిర్మాణం పనులకు 28 తేదిన ఉదయం 10గంటలకు శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పభూమి పూజ నిర్వహిస్తున్నారని సదరు కార్యక్రమంనకు బ్రహ్మసముద్రం మండల పరిధిలోని కూటమి ప్రభుత్వ నేతలు విరివిగా పాల్గొని కార్యక్రమం జయ ప్రదం చేయాలని కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు కార్య కర్తలకు సూచించారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో అధ్యక్షుడు అంకె ఓబులేసు. సర్పంచ్ వనిత మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పురాతన గణపతి విగ్రహాన్ని దొంగలించిన వారిని పట్టుకుంటాం

**- సిఏ రాజ్ కుమార్**

**అగళి ఫిబ్రవరి27 ప్రభాతవార్త**



విచారణను ముమ్మరం చేస్తాం సీఐ రాజకుమార్

మండల కేంద్రమైన అగళిలో ఉన్న పురాతన శంకరేశ్వరస్వామి దేవాలయం పక్కలో ఉన్న 700 ఏళ్ల నాటి గణపతి విగ్రహాన్ని గుప్త నిధుల తవ్వకం దారులు దొంగలించిన విషయమై రాజ్ కుమార్ శుక్రవారం సాయంత్రం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ విషయమే చర్చించారు. గణపతి దొంగలు ఎంత పెద్ద వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని దీనికోసం ప్రత్యేకంగా మూడు టీంలను ఏర్పాటు చేసి విచారణ చేస్తున్నామని ఈ సందర్భంగా సిఐ గ్రామస్తులకు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దొంగలను పట్టుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆధునిక కమ్యూనికేషన్ సాంకేతికతలపై పివికెకెలో శిక్షణా శిబిరం

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

పీవీకేకే ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మైక్రోవేవ్, ఆప్టికల్ కమ్యూనికేషన్ ల్యాబ్ అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన టెక్నో ల్యాబ్ ఇంస్ట్రుమెంట్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్, ప్రముఖ ఆర్ఎఫ్ మైక్రోవేవ్ నిపుణులు జె.రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

రాడార్, క్షిపణి వ్యవస్థల అభివృద్ధిలో విశేష అనుభవం కలిగిన ఆయన, మైక్రోవేవ్ భాగాలు, ఆర్ఎఫ్ కొలత సాంకేతికతలు, ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్ వ్యవస్థలపై సమగ్ర వివరణ అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ..ఈ వర్క్‌షాప్ మూడవ సంవత్స రం బీ.టెక్ విద్యార్థులు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు. ప్రయోగశాల పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలతో అనుసంధానిస్తూ, రక్షణ, అంతరిక్ష మరియు టెలికమ్యూనికేషన్ రంగాల్లో మైక్రోవేవ్, ఆప్టికల్ సాంకేతి కతల ప్రాధాన్యతను వివరించారని తెలిపారు. కళాశాల చైర్మన్ డా.కిషోర్ పల్లె మాట్లాడుతూ..ఇలాంటి సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుప రచడమే కాకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దుతాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగల సామర్థ్యాన్ని సంపాదిస్తారు అని పేర్కొన్నారు. కార్యక్రమం కళాశాల ఏఓ డా.కె.మనోహర్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి మరియు వైస్ ప్రిన్సిపాల్ డా.పి.దీప్తి జోర్దానా ఆధ్వర్య ంలో నిర్వహించబడింది. వర్క్‌షాప్ సమన్వయకర్తలుగా ఎస్.రవికుమార్, ఎస్.రాఘవేంద్ర స్వామి వ్యవహరించారు.



శిక్షణ శిబిరంలో ప్రసంగిస్తున్న ప్రతినిధులు

## ఎస్.వీ.డిగ్రీ, పీజీ కళాశాలలో డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ముగింపు సభ ఘనంగా నిర్వహణ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మార్కెటింగ్ ఆఫ్‌లైన్ శిక్షణ తరగతుల యొక్క ముగింపు కార్యక్రమం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధ రరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సి పాల్ డా.ఎన్ .ఏ.వి. ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చదిద్దడంలో కీలక పాత్ర పోషిం చేటువంటి ఇలాంటి మరెన్నో నైపుణ్యాభివృద్ధి, శిక్షణా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కచ్చితంగా నిర్వహి స్తామని, విద్యార్థులను ఆధునిక ఉద్యోగావకాశాలకు సిద్ధం చేస్తామని దీనికి కళాశాల యాజమాన్యం కట్టుబడి ఉన్నట్లు అయన తెలిపారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.శ్రీనాథ్ ప్రసంగిస్తూ డిజిటల్ యుగంలో మార్కెటింగ్ నైపుణ్యాల యొక్క ప్రాముఖ్య తను వివరించి, విద్యార్థులు నేర్చుకున్న జ్ఞానాన్ని వృత్తి జీవితంలో వినియోగిం చుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.సాయిరామ్, ట్రైనర్ ఖాజీ సయ్యద్ మొయినుద్దీన్, అదనపు జిల్లా నైపుణ్యాభివృద్ధి ఎగ్జిక్యూ టివ్ పి.జి. జగన్ యాదవ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు తదితరులు

## ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ !

రాప్తాడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో జరిగిన పనులపై క్షేత్ర స్థాయిలో సామాజిక తనిఖీ బృందం పారదర్శకంగా తనిఖీలు చేపట్టనుందని ఎంపీడీవో విజయ కుమారి తెలిపారు.

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండల పరిధిలో 16 గ్రామ పంచా యతీలలో 2024-25 వార్షిక సంవత్సరంలో జరి గిన పనులు మీద 18 వ విడత సామాజిక తనిఖీ నిర్వ హించేందుకు శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో విజయకుమారి ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామాల పరిధిలో పారదర్శకంగా జరగాలని సూచిం చారు. ఉపాధి పనుల నిమిత్తం ఖర్చు చేసిన నిధుల వివరాలు ఆడిట్ అధికారులకు సక్రమంగా అందజేయా లన్నారు. అలాగే వాటి నిజ నిర్ధారణకు అన్ని శాఖల సిబ్బంది సహకరించాలని ఆమె ఆదేశించారు. దీని నిమి త్తం ఎవరు కూడా ఎటువంటి అవకతవకలకు పాల్ప డవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పంచా యితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్‌డేలో పాల్గొన్న ఎన్‌సిసి క్యాడెట్లకు ఘన సన్మానం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల ఎన్‌సిసి రెండు యూనిట్ విభాగాలు (ఎస్‌డి అండ్ ఎస్‌డబ్ల్యు) జనవరి 2026లో న్యూ ఢిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్‌లో ఎంపికైన క్యాడెట్‌కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పద్మశ్రీ నేతృత్వంలో నిర్వహించారు. ముఖ్య అతిథి, ఎన్‌సిసి మోనిషా సుబ్బా, కమాండింగ్ ఆఫీసర్, ఎన్‌సిసి 6 (ఆంధ్రా) బెటాలియన్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఆర్‌డిసి క్యాడెట్ కె.రాఘవను సత్కరించారు. తరవాత ఎన్‌సిసి ప్రాముఖ్యతను క్యాడెట్‌లకు ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తరవాత నమోదు ద్వారా క్రమశిక్షణ, సమయపాలనను పెంపొందించడం ద్వారా దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం, అవసరమైన ప్రజలకు సామాజిక సేవను అందించడం యొక్క ప్రాము ఖ్యతను తెలియజేసారు. ఎన్‌సిసి యూనిట్ల సిటిఓలు, ఎల్‌టి జి.చిన్న వెంకటమ్మ, డాక్టర్ ఎం.రామాంజనేయులు, ఆర్‌డిసి క్యాడెట్‌లను అభినందించిన తరవాత తమ, ఎన్‌సిసి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ అభిప్రాయాలను పంచుకున్నారు. డా.డి.సహదేవుడు, వైస్ ప్రిన్సి పాల్, అకడమిక్ కోఆర్డినేటర్ విష్ణు ప్రకాష్, జితేంద్ర ఐక్యూఎసి కోఆర్డినేటర్, డాక్టర్ ఇ అహ్మద్, ఇంగ్లి ష్ అధ్యాపకులు, ఇతర అధ్యాపకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఎన్‌సిసి క్యాడెట్లను సన్మానిస్తున్న దృశ్యం

## పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే ప్రకటించాలి
### - ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే.నరేష్ కుమార్ డిమాండ్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం ఈనెల 26, 27 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తం గా అన్ని తాలూకా కేంద్రాల వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అనంతపురం తాలూకా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్ ప్రసంగిస్తూ..గత ప్రభుత్వం వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రివర్స్ పిఆర్సీతో ఉద్యోగులను ఉపాధ్యాయులను మోసం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను వంచన చేస్తుందన్నార న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు సోమిరెడ్డి శివారెడ్డి,మదన్, ఓబులేసు యల్లప్ప ఆడిట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ జీవో కమిటీ సభ్యులు గురురాజ సీనియర్ నాయకులు నాగేంద్ర ప్రసాద్ నాగరాజు సహా 80 మంది ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్‌కి మెమొరాండం సమర్పించారు.



వినతి పత్రం అంద జేస్తున్న దృశ్యం

## జనసేన పార్టీ సభ్యత్వం నమోదు ప్రారంభం

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని ఆకు లేడు, కల్లుమడి గ్రామంలో జనసేన పార్టీ జిల్లా కార్యద ర్శులు చొప్పా చంద్రశేఖర్, బొమ్మన పురుషోత్తం రెడ్డి లాం ఛనంగా ప్రారంభించారు. గ్రామంలోని జనసేన పార్టీ సాధకులు మధు, శివభారత్‌తో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క జనసైనికుడు వీర మహిళ సామాన్య ప్రజలు సభ్యత్వ నమోదు చేసుకుని క్రియాశీలక మెంబర్ నుంచి నాయకులుగా ఎదిగి వారి కుటుంబానికి ఆసరాగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల మండల ఉపాధ్యక్షులు బి.సాయిశంకర్, జనసైనికులు మహేష్, నాగరాజు, వీర మహిళలు లలితమ్మ, ధనలక్ష్మి, యువకులు మల్లికార్జున, సురేష్, కేశవయ్య తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ సభ్యత్వం నమోదు చేస్తున్న దృశ్యం

## మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు చేయూతనివ్వండి - ఎంఈఓ నరసింహరాజు

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు విద్యార్థులు సాధించేందుకు తల్లిదండ్రులు చేయూతన ందించాలని ఎంఈఓ నరసింహ రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఎంఈఓ-1 నరసింహరాజు, ఎంఈఓ-2 శివప్రసాద్, విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి వారి చదువుల గురించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి జాగ్రత్తలు చెప్పి టివిలకు దూరంగా విద్యార్థులను ఉంచాలని, సెల్‌ఫోన్లు ఇవ్వరాదన్నారు. మంచి మార్కులు ఎలా సాధించాలో విద్యార్థులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కర హరినాథ్, 10వ తరగతి క్లాస్ టీచర్ నాగరాజు, పిడి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహరాజు

## పశుగ్రాసం అగ్నికి ఆహుతి

ఆత్మకూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరు గ్రామం హరిజన నరేష్‌కు చెందిన పశువుల మేత శుక్రవారం అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో సుమారు 50 వేలు విలువ గల వరిగడ్డి అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయిందని బాధితుడు ఆవేదన వ్యక్తంచేశారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు. కుటుంబ పోషణ కోసం పాడి ఆవులను, పెంచుకొని వచ్చే పాల డబ్బులతో జీవనం సాగిస్తున్నామని బాధితుడు పేర్కొన్నారు. తనకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులను కోరారు.



కాలిపోతున్న పశువుల మేతను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

## నేడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి
### - ఆదేశాలు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారులకు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎపిఎంఎస్, కెజిబివి, ఎస్‌డబ్ల్యూ పాఠశాల ప్రిన్సిపాల్స్‌కు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా 6 నుంచి 9వ తరగతుల విద్యార్థులకు చక్కటి సైన్స వీడియోలను, ప్రఖ్యాత శాస్త్ర వేత్తల జీవిత విశేషాలను, మన దేశం సైన్స్‌లో సాధించిన ప్రగతిని టివి, ఐఎఫ్‌పిలలో ప్రదర్శించాలని సూచించారు.

## మార్తాడులో నేడు తాతారూడస్వామి రథోత్సవం ప్రారంభం.

.గార్లదిన్నె, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :

మార్తాడు గ్రామంలో ఏటా నిర్వహించే తాతారూడస్వామి రథోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం ధ్వజారో హణ, రుద్రాభిషేకం, కలశస్థాపన నిర్వహించారు. ఈ ఉత్సవాలకు అనంతపురంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, కర్నూలు జిల్లా ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తుంటారు. నేడు గంగపూజ, మంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ, అన్నదానం నిర్వహించనున్నారు. సాయంత్రం స్వామివారి రథోత్సవం గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా సాగనుంది. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఐకమత్యంతో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి.



పూల అలంకరణ లో తాతారూడ స్వామి..

## నేషనల్ ఆస్ట్రానమీ సైన్స్ ఒలంపియాడ్ (ఎన్.ఏ.ఎస్.ఓ)ఎగ్జామ్‌లోభాష్యం విద్యార్థుల విజయ దుందుభి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అనంతపురం నగరం హౌసింగ్ బోర్డులో గల భాష్యం పాఠశాల విద్యార్థులు జాతీ యస్థాయి, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. వీరిని జిల్లా ఎస్పీ పి.జగదీష్, అనంత పురం పట్టణ డిఎస్పి, వి.శ్రీనివాసరావు అభినందించారు. భాష్యం విద్యా సంస్థల విద్యార్థులతో ఎస్పీ జగదీష్ సరదాగా కాసేపు ముచ్చటించారు. విద్యార్థులను వారు సాధించిన ర్యాంకులను తెలుసుకొని ప్రత్యేకంగా అభినందించారు. భాష్యం స్కూల్ విద్యార్థులకు జాతీయస్థాయిలో 100లోపు 11 ర్యాంకులు, 1000లోపు 16 ర్యాంకులు సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యమవుతుందని వారు విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించారు.



: జిల్లా ఎస్పీతో చిన్నారులు

## సజావుగా సాగుతున్న ఇంటర్మీడియెట్ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

జిల్లాలో నేడు (శుక్రవారం) ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము విద్యార్థులకు బోటనీ, హిస్టరీ పరీక్షను నిర్వహించారు. ఈ రోజు పరీక్షలకు సెట్-3 ప్రశ్న పత్రాన్ని వాడటం జరిగింది. ఈ రోజు పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 945గాను 861 మంది హాజరు కాగా, 84 మంది గైర్హాజర్ కావడం జరిగినది. ఒకేషనల్ విద్యార్థులు 2255 గాను 2124 మంది హాజరు కావడం జరిగినది 131 మంది గైర్హాజర్ కావడం జరిగినది. కన్వీనర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 05 పరీక్షాకేంద్రాలను, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి శ్రీ యస్.వి.యస్. గురవయ్య చెట్టి గారు 03 పరీక్ష కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 5 పరీక్షాకేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 08 పరీక్షాకేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 8 పరీక్షాకేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగినదని, పరీక్షలను సిసి కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని, కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపాధిహామీ పనులపై సమీక్షా సమావేశం

కూడేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో డ్వామా పిడి సలీం భాష ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షలో భాగంగా ఇన్ ప్రోగ్రెస్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా కొత్తగా శాంక్షన్ వచ్చిన పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ పనులను క్షేత్రస్థాయిలో తొందరగా పూర్తి చేసి బిల్లులు మొత్తం అప్లోడ్ చేయాలని, అదేవిధంగా కూలీల సంఖ్య పెంచాలని, రాబోవు 25 రోజులలో మొత్తం యాభైవేల పని దినాలను కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పోలేరయ్య, ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగ దివ్య, ఈసీ రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకులు, బి.ఎఫ్.టి, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

## వైయస్ఆర్ టిఎఫ్ జిల్లా కోశాధికారి లక్ష్మణ్‌రావుకి ఆత్మీయ వీడ్కోలు సమావేశం



వీడ్కోలు సందర్భంగా సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

బొమ్మన్‌హాల్ మండలం, ఎల్‌బి నగర్, మండల ప్రాథమిక పాఠశాలలో యస్‌జిటి టీచర్‌గా పని చేస్తున్న ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి జె.లక్ష్మణ్ రావు అంతర్ జిల్లా బదిలీల లో శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా వారికి ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఓబుళపతి, జిల్లా నాయకులు త్రినాథ్ రావు, నాగరాజు, మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున, లక్ష్మణ్ రావు, రామానాయుడుకి దుశ్శాలువా కప్పి, పూలమాలలు వేసి మెమొంట్‌తో ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఉపాధ్యాయులు సుబ్బారాయుడు, రవి, భాస్కర్, శరత్, క్రిష్ణ, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ అధికారి కెప్టెన్ డాక్టర్ సత్య ప్రసాద్ దృష్టికి సమస్యలు

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

కొవ్వూరు నగర్‌లోని సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో విజయవాడ నుంచి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ అధికారి కెప్టెన్ డాక్టర్ సత్య ప్రసాద్ మాజీ సైనికుల సమస్యలను తెలుసుకోవడానికి వచ్చిన సందర్భంగా తమ సమస్యలన్నీ తెలియజేశారు. అం దులో ముఖ్యంగా రిజర్వేషన్స్‌లో హారిజెంటల్ పద్ధతి కాకుండా వర్టికల్ రిజర్వేషన్ అమలు చేయాలని కోర డమైనది ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ రాయలసీమ ఏర్పా టు చేయడానికి అడగడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రం విడిపోయిన తర్వాత సైన్యం మొత్తం హైదరాబాద్‌కు పరి మితం అయింది. కాబట్టి మన రాష్ట్రంలో కూడా కనీ సం ఒక బ్రిగేడ్ వచ్చేట్టుగా చూడాలని కోరారు. అనం తపురం జిల్లా మాజీ సైనికుల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు కెప్టెన్ దూదేకుల షేకన్న ఆధ్వర్యంలో డైరెక్ట ర్‌ని, ఫ్లైట్ లెఫ్టినెంట్ డాక్టర్ బాలాజీ గారిని శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అదేవిధంగా నూతనంగా నియమితులైన అనంతపురం జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారిగా రజాక్ ఖాన్‌ని కూడా సన్మా నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ తిమ్మా రెడ్డి, సిద్ధన్న, రవికుమార్, కృష్ణ, బండి వెంకటరమణ, నరసి ంహులు, హుస్సేన్, వీరాచారి, అబ్దుల్ ఖాదర్, మణి కుమార్ తదితర మాజీ సైనికులతో పాటు ఆఫీస్ స్టాఫ్ గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను వివరిస్తున్న మాజీ సైనికులు

## పోలీస్ రక్షక్ వాహనంపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

అనంతపురం క్రైమ్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతోపాటు రక్షకు వాహనంపై దాడికి పాల్పడిన వ్యక్తి కటకటాల పాలయ్యాడు. వివరాల మేరకు బుధవారం రాత్రి రాణి నగర్ కు చెందిన బళ్లారి బాబా మోలా మద్యం మత్తులో తన భార్యను కొడుతున్నట్లు ఒన్ టౌన్ పోలీసులకు సమాచారం అందింది. వెంటనే రక్షక్ పోలీసులు ఘటనా స్థలికి వెళ్లారు. అప్పటికే బాబామోలా న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నాడు. అటుగా వెళ్తున్న రామప్పపై దాడి చేసి అతని సెల్ ఫోన్ లాక్కున్నాడు. అంతేకాకుండా బైక్ పై వెళ్తున్న ఓ మహిళపై దాడికి యత్నించి ఆమె బండి మీద నుండి కిందపడేలా చేశాడు. ఆసమయంలో అదుపులోకి తీసుకునేందుకు యత్నించిన పోలీసుల విధులకు ఆటంకపరిచి తిరగబడ్డాడు. రక్షక్ వాహనం అద్దాన్ని తలతో బాది డ్యామేజ్ చేసి పరారయ్యాడు. ఒన్ టౌన్ పోలీసులు అతన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా మార్చి 12 వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా నింది తుణ్ణి జిల్లా జైలుకు తరలించారు. న్యూసెన్స్ క్రియేట్ చేసే వారిపై ప్రత్యేక నిఘా...

ఒన్ టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లునగర పరిధిలో పబ్లిక్ ప్రదేశాల్లో న్యూసెన్స్ సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా వేశామని ఒన్ టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, మద్యం సేవించి అల్లర్లు చేయడం, మహిళలు, వృద్ధులను వేధించడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామ న్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే బైండోవర్ కేసులు నమోదు చేసి, రిమాండ్‌కు పంపించడముతో పాటు వాహనాలను సీజ్ చేస్తామన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద, పాఠశాలలు, కాలేజీలు, మార్కెట్ ప్రాంతాలు, రెసిడెన్షియల్ ఏరియాల్లో ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తామన్నారు. ప్రజలు ఎలాంటి న్యూసెన్స్ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించగలరు.



నిందితున్ని అరెస్టు చేసిన దృశ్యం

## గెలుపొందిన యువకులకు నగదు బహుమతి అందజేస్తున్న సిఐ రాజు
### - కలగళ్లలో ఘనంగా కాశీ విశ్వనాథ స్వామి గోపురం ప్రతిష్ట

కూడేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలగళ్ల గ్రామం నందు కాశీ విశ్వనాథ స్వామి గాలిగోపురం ప్రతిష్ట సందర్భంగా కలగళ్ల గ్రామం నందు స్వామివారికి విశేష పూజలు అభిషేకాలు భక్తులు మృక్కులు తీర్చడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామంలో కబడ్డీ పోటీలు, అలాగే ఇరుసుల పందెములు పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న వారికి మొదటి బహుమతి 10000, రెండవ బహుమతి 5000 , మూడవ బహుమతి రూ.3000 చొప్పున సిఐ రాజు చేతులు మీదుగా గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. కబడ్డీ పోటీలో ప్రథమ బహుమతిగా కలగళ్ల గ్రామ యువకులు గెలవగా రెండవ బహుమతి కూడేరు గ్రామ యువకులు గెలవడం జరిగింది. మూడవ బహుమతి కల్లూరు గ్రామ యువకులు కబడ్డీ పోటీలు గెలుచుకోవడం జరిగింది. అలాగే ఇరుసు పందెములు ఎత్తుటలో పి నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు మొదటి బహుమతి ఐదువేల రూపాయలు నగదు పోటీలో గెలుపొందారు, రెండవ బహుమతి తోపుదుర్తి గ్రామం. మూడో బహుమతి అరవకూరు గ్రామం యువకులు ఇరుసు పందెంలలో నగదు గెలుచుకోవడం జరిగింది. కాశీ విశ్వనాథ స్వామి పరుస సందర్భముగా సిఐ రాజు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తున్న దృశ్యం

## అందరికీ అన్నం పెట్టే అన్నదాతే దేశానికి దైవం

కూడేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

జల్లిపల్లి గ్రామంలో స్థానిక సచివాలయం వద్ద సుమన్ టీవీ, రైతు టీవీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. విశిష్ట అతిథులుగా హాజరైన డాక్టర్ కోనంకి శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ విద్య, వైద్యం అందిన ప్పుడే పల్లెసీమల్లో అభివృద్ధి సాధ్యమన్నారు. అన్నదాతల కష్టాలను గుర్తించిన రైతు టీవీ, సుమన్ టీవీ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరం పేరుతో ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. అనంతపురం జిల్లాలో ఇవాళ జల్లిపల్లి గ్రామంలో వైద్య శిబిరం తొలి అడుగు వేసిందని ఇక ముందు జిల్లా అంతటా అన్ని గ్రామాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు విరివిగా జరగాలని తాను ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇకనుంచి సామాన్యుల టీవీ గా పేరు పొందిన సుమన్ టీవీఏ గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించినా తాను తప్పకుండా హాజరవుతానన్నారు.

రైతు టీవీ ఇన్చార్జి ప్రభాకర్ మాట్లాడుతూ.. అన్నదాత ఆనందంగా ఉన్నప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుందన్నారు. రైతులు ఆనందం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ఒక వేదికగా ఉండాలని ఉద్దేశంతోనే రైతు టీవీని జనం ముందుకు తెచ్చామ న్నారు. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఇకనుంచి ఏ గ్రామంలో ఏ రైతుకు కష్టం వచ్చినా వారికి అండ దండగా రైతు టీవి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామలక్ష్మమ్మ, టీడీపీ నాయకులు చంద్ర, నాగరాజు, రాము, పెద్దిరాజు, ప్రవీణు, త్రిలోచనలతో పాటు ఆశా వర్కర్లు సక్కుబాయి, రామలక్ష్మిలు, బాలసుబ్రమణ్యం, వీరశేఖర్ రెడ్డి, అంబన్న, రమ్య, కాస్తూరి, తేజ, ప్రభు, అరవింద్‌లు తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిభిరంలో సూచనలు సలహాలు ఇస్తున్న డాక్టర్లు

## విద్యార్థులకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

బాపట్ల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్ నందు అత్యంత ప్రతిభ కనబరిచి, ఏప్రిల్ నెలలో బీహార్‌లో జరిగే సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు సెలెక్ట్ అయిన జిల్లాపరిషత్ హైస్కూల్ సిద్దరాంపురం క్రీడాకారుడికి అభిలాష్ కి,ఏపి లో జరిగే సౌత్‌జోన్ టోర్నమెంట్‌కు సెలెక్ట్ అయిన క్రీడాకారుని అంజలి కి, టీడీపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి రామలి ంగారెడ్డి రూ,10,000 ఆర్థిక సహాయం చేసి క్రీడాకారులను అభినంది ంచారు. తల్లిదండ్రులు ఎవరు లేకున్నా ఇంత స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని అంజలి కి భవిష్యత్‌లో పై చదువులు చదవడానికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు.

## మార్చి 1న 5వ తరగతి, నీట్ ఎంట్రెన్స్ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మార్చి 3న 5వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం, ఐఐటి నీట్ ప్రవేశ పరీక్ష మార్చి 1న జరుగునని, సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల డిసిఓ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 9:30ఎఎం నుంచి 11:00ఎఎం వరకు, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం, 12:00పిఎం నుంచి 1:30పిఎం గంటల వరకు జరుగునని, ఐఐటి నీట్ పరీక్ష 3:00 పిఎం నుంచి 4:00 పిఎం గంటలకు వరకు జరుగునని తెలియజేశారు.

## చిన్నారి సుఖీభవ



యం.జస్మిత
తల్లి : యం.లక్ష్మి
తండ్రి : యం.నాగేశ్వరరావు
తరిమెల గ్రామం

04ATP27_04ATP27.qxd 27-02-2026 PM 11:22 Page 1



# శ్రీవారి సంబరానికి శ్రీకారం

## - ఖాద్రీషుని బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ - పూజా కార్యక్రమాల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

.ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం రాత్రి అంకురార్పణకు శ్రీకారం చుట్టారు. యాగశాలలో శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. అంకురార్పణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. పక్షం రోజులపాటు సాగే ఈ ఉత్సవాలకు ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని, అష్ట దిగ్పాలకులను వేడుకోవడం, ఉత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానించడాన్ని అంకురార్పణ అంటారు. యాగ శాలలో పుణ్యవచనం, నిర్వహించి శ్రీవారి ఆలయంలో స్వామివారి సర్వ సన్యాధ్యక్షుడైన విశ్వకేసున్ని సర్వాంగ సుందరంగా అలంకరించి విశేష సమర్పణచేసి అనంతరం ఆలయ మర్యాదలకు ఈశాన్య దిక్కునకు వెళ్లి ఉత్సవాల ప్రారంభ సూచికగా విశ్వశేషు సమక్షంలో ప్రధానాచార్యులు భూమాత అనుగ్రహం కోసం భూమాతకు విశేష ఆరాధన చేశారు. భక్తి శ్రద్ధలతో మట్టిని సేకరించి యాగశాలకు చేరుకున్నారు. ప్రధానాచార్యులు బ్రహ్మాస్థానంలోఉండి విశేష ఆరాధనలు చేశారు. ఈ సందర్భంగా యాగశాలలు, నిత్యజ్ఞహోత్రాన్ని వెలిగించారు. ఉత్సవాలు ముగిసేవరకు ఇది వెలుగుతూనే ఉంటుంది. కళ్యాణంనాటి నుంచి ఉత్సవాలు ముగిసేవరకు శ్రీవారు యాగ శాలలోనే కొలువు తీరుతారు. పుట్టమన్ను సేకరించి యాగశాలలు, నవధాన్యాలను వలక పోస్తారు. ఇందులో మొలకలు ఏ దిక్కున వస్తాయో ఆ వైపు పంటలు భాగా పండుతాయన్నది భక్తుల నమ్మకం. అంకురార్పణ అనగా ప్రకృతి ఆరాధన, ప్రకృతి అనగా భూదేవి, శ్రీ పని ప్రారంభించాలన్నా మొదట స్త్రీని పూజించి కార్యక్రమంలో భాగస్వామిని చేయడం పూర్వం నుంచి వస్తున్న ఆచారం అని ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు తెలియజేశారు. మొదటి రోజు కార్యక్రమం వేద మంత్రోచ్చారణల మధ్య సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెండిదండి శ్రీనివాస్‌రెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



కియాస్కి మిషన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**ఎ1టిఎంఎస్ (సేవా టికెట్స్) మిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట :** .ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఎ1టిఎంఎస్ (సేవా టికెట్స్) మిషన్‌ను ఆదివారం ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. నేటి శనివారం నుంచి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం, సేవా టికెట్లు, దర్శనం, తలనీలాల టికెట్లతోపాటు విరాళాలు సమర్పించు కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించుటను దృష్టిలో ఉంచుకుని దేవాదాయ కమిషన్ ఆదేశాల మేరకు కియాస్క్ మిషన్స్‌ను ప్రారంభించామన్నారు. భక్తులు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వెండిదండు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారు శ్రావణికి వివాహ ఆహ్వాన పత్రిక

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని టిడిపి నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి కలిసి తన కుమారుడు జనార్ధన్‌రెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ ఏకైక కుమారుడు జనార్ధన్‌రెడ్డి-సనాతన వివాహానికి రావాలని ఆహ్వానించారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వివాహ ఆహ్వాన పత్రికను అందజేస్తున్న గౌరు చరితారెడ్డి

# పేదల ప్రాణరక్షణకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగం

## - 10మందికి రూ.765970చ్రెక్కుల పంపిణీ చేసిన ఎంపీ బీ.కే పార్థసారథి

పెనుకొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పేదల ప్రాణ రక్షణకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగమని హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కే పార్థసారథి తెలిపారు.

పెనుకొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో శుక్రవారం ముఖ్య మ ంత్రి సహాయ నిధి 10 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 7, 65,970/ చెక్కులను హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థ సారథి, ఆయన కుమారుడు యువ నాయకుడు బి.కే సాయి కళ్యాణ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొత్తపల్లి దేవా నరసింహులు, పెనుకొండ పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు ర విశంకర్, గోనిపేట వెంకటేశులు, మునిమడుగు రమేష్, కురుబ వాండ్లపల్లి వరప్రసాద్ ,తదిత రులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎంపీ బీ.కే పార్థసారథి

# ఉపాధి హామీ పనులలో నీటి సంరక్షణ పనులు చేపట్టండి..

## 150 రోజులు పని దినాలు కల్పించాలి - పనిచేసిన రోజులకు వేతనాలు త్వరగా చెల్లించేలా చర్యలు - కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

కొత్తచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

భూగర్భ జలాలు పెంపొందాలంటే ఉపాధి హామీ పనులలో నీటి సంరక్షణ పనులు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశించారు కొత్తచెరువు మండలం, కొడపగాని పల్లి పంచాయతీ వేములేటిపల్లి గ్రామం సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో ముచ్చటించారు నీటి సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామంలో పనికి హాజరు కాకుండా ఉంటున్న కూలీలను ఎక్కువ సంఖ్యలో పనికి వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారుల ఆదేశించారు కూలీలకు, 300 రూపాయలు పని కల్పించేలా చర్యలు చేపట్టి, 100 నుండి 150 పెరిగిన రోజులను కూడా ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న కారణంగా ప్రతి కూలి రెండు లీటర్లు పైబడి నీరు తెచ్చుకోవాలని కూలీలకు సూచించారు. పీడర్ ఛానల్ ఎక్కడ నుండి మొదలై ఎక్కడ వరకు చేరుతుందని జల వనరుల శాఖ ఇంజనీర్ ను అడిగి తెలుసుకున్నారు. వేతనాల చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని నిత్య అవసరాలకు ఇబ్బందులు వస్తున్నా యని చెప్పి కూలీలు కలెక్టర్ తో వాపోగా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావాల్సి ఉందని త్వరలోనే వస్తాయి అని చెప్పి ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎపిడి రమేష్ బాబు ఎంపీడీవో నటరాజ్ జల వనరుల శాఖ ఇంజనీర్ జమునాబాయ్ పంచా యతీ కార్యదర్శి సాయి నాథ్ మండల ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ సూర్య నారాయణ జేఈ సీతారాం నాయక్ సాంకేతిక సహాయకులు నరసింహులు, సూర్యనారా యణ, రాఘవేంద్ర, ఏపీడి అసిస్టెంట్ మనోహర్, ప్లాంటేషన్ సూపర్వైజర్ రామకృష్ణారెడ్డి, జయరాం, క్షేత్ర సహాయకులు విశ్వనాథ్, సుధీర్, మారుతి, నరసింహులు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

# అనంత ఎమ్మెల్యే అనుచరుల దౌర్జన్యాలపై కలెక్టరేట్ ముట్టడి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హెచ్చరిక

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులపై భూదందాలు, భూ అక్రమాలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో బాధితులతో కలిసి మార్చి చివరిలో కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్ ప్రకటించారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకుల అండదండలతో నగరంలో భూములు, ఇళ్ల స్థలాలు కబ్జా చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. సామాన్య ప్రజలు తమ భూములు, ప్లాట్లు అక్రమంగా ఆక్రమించబడుతున్నాయని, డబ్బులు వసూలు చేయడానికి బెదిరింపులు ఎదుర్కొంటున్నారని పలువురు బాధితులు సిపిఐని ఆశ్రయిస్తున్నారని తెలిపారు. గతంలో పాపంపేట, గుత్తి ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలపై స్థానిక ఎమ్మెల్యేలు చర్యలు తీసుకుని కబ్జాలను అడ్డుకున్నప్పటికీ అనంతపురంలో మాత్రం పరిస్థితి అదుపులోకి రాలేదని విమర్శించారు. నగరంలో టౌన్ ప్లానింగ్, మున్సిపల్ కార్యాలయం, పోలీస్, మైనింగ్ తదితర ప్రభుత్వ శాఖల్లో ఎమ్మెల్యే పేరు చెప్పుకొని నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేయాలని డిమాండు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై ప్రకటించిన లక్ష్యం అమలు కాలేదని, పట్టణం నుంచి గ్రామాల వరకు గంజాయి, బెల్ట్ షాపులు, జూదం పెరిగిపోవడం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు అక్రమాలకు పాల్పడితే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఇదే సమయంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ స్థానాలకు పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

# ఎస్సీ ఎస్టీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ్తన్న వైయస్ జగన్మోహన్‌రెడ్డి

## సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు వైఎస్సార్సీపీ లో అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారికి సముచిత గౌరవం అందిస్తున్న నాయకుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వైకాపా నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీల పై అధిక దౌర్జన్యలకు పాల్పడుతూ ఆటవిక పాలన సాగిస్తోందని విమర్శించారు. సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ పీర్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరు కలసి కట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ,వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చామలూరు రాజగోపాల్,మిద్దెకుళ్ళాయప్ప,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసునాయక్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజినేయులు, సర్పంచు పార్వతి, నియోజకవర్గం అధ్యక్షులు మంత్రి ఆంజనేయులు, నియోజకవర్గంలోని 6 మండలాల అధ్యక్షులు ప్రభుదాసు,మారుతి ,నీలకంఠ,నారాయణస్వామి,సూర్యనారాయణ,రామ్మోహన్, ఎస్సీ,ఎస్టీ సెల్ నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



ఎస్సీ ఎస్టీ నాయకులతో మంత్రి శైలజనాథ్

# జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు చేసుకోండి

## శింగనమల నియోజకవర్గం ఇంచార్జి మురళీకృష్ణ

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

జనసేన పార్టీ కార్యకర్తలందరు తప్పని సరిగ సభ్యత్వ నమోదు చేసుకోవాలి దేశంలోనే రాజకీయ పార్టీల్లో కార్యకర్తల యోగక్షేమాలను కోసం జనసేన పార్టీ కృషిచేస్తుందని శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జి సాకే మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు అహుడా చైర్మన్ టీసీ వరణ్,చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, ఆదేశాల మేరకు నియోజకవర్గం ఇన్‌చార్జి సాకే మురళీకృష్ణ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ మురళీకృష్ణ మాట్లడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పెట్టిన ఈ గొప్ప ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రతిఒక్కరు చేసుకోవాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. కార్యకర్తకు అనుకోని సంఘటనలవలన ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలకు కొండత అండగా ఉండేవిధంగా 5లక్షల రూపాయలు ప్రమాద భీమా ఉంటుందన్నారు. గతంలో శింగనమల నియోజకవర్గంలో చాల మంతి కార్యకర్తల కుటుంభాలకు అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా కార్యదర్శి చొప్ప చంద్రశేఖర్,జిల్లా సంయుక్త కార్యదర్శిలు బొమ్మన పురుషోత్తంరెడ్డి,కృష్ణమూర్తి,మండల కన్వీనర్ ఎర్రిస్వామి,కొర్రపాడు నాగేంద్ర తదితిరులు పాల్గొన్నారు.



సభ్యత్వం నమోదుచేస్తున్న జనసేన నాయకులు

# పీపుల్ ట్రీ స్కూల్ విద్యార్థులపై మాదక ద్రవ్యాల ఆరోపణలు

## - ఏబీవీపీ ఆందోళన





ఆందోళన చేస్తున్న వారిని అడ్డుకుంటున్న పోలీసులు

బళ్లారి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

నగరంలోని తాళూరు రోడ్డులో ఉన్న పీపుల్ ట్రీ స్కూ ల్ మరియు కాలేజీలో విద్యార్థులకు గాంజా విక్రయం జరుగు తోందని ఆరోపిస్తూ,ఈ రోజు పాఠశాల ముం దుగా అఖిల్ భారతీయ విద్యార్థి పరిషద్ (ఏబీవీపీ) ఆధ్వ ర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందో ళనకారులు పాఠశాలకాలేజీ ప్రాంగణంలో ఉన్న పూల కుండలు, పీఠోపకరణాలు,కిటికీ గాజులను ధ్వంసం చేశా రు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు సంఘట న స్థలానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా ఏబీవీ పీ నాయకుడు నాగరాజ్ మాట్లాడుతూ, పాఠశాలలో బా లికల యూనిఫాం సరైన విధంగా లేదని,మోకాళ్ల వరకు ఉండేలా నిబంధనలు పెట్టడం వల్ల పిల్లల్లో లై ంగిక ప్రేం ణలు కలుగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు పాఠశాల యాజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చినా స్పందన లభించలేదన్నారు. కొన్ని నెలల క్రితం ఈ పాఠశాల విద్యార్థినిపై అదే పాఠశాల విద్యార్థులు గాంజా సేవించి అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనపై కూడా ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. పాఠశాలకాలే జీ ప్రాంగణంలో విద్యార్థినులు గాంజా సేవిస్తున్న దృ శ్యాలను ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారని తెలిపారు. ముఖ్యంగా హాస్టల్ విద్యార్థుల మధ్య గాంజా వినియోగం ఎక్కువగా ఉందనే అనుమానం తమ సంస్థకు కలిగిందని,దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలేజీ సిబ్బంది ప్రవర్త నపై ఆగ్రహంతో కొందరు కార్యకర్తలు ఆస్తి ధ్వంసానికి పాల్పడ్డారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో మాటల తూటాలు కూడా పేలాయి. పరిస్థితి అదుపు తప్పుతుందనే భావించి గ్రామీణ పోలీస్ స్టేషన్ సీఐ ఉదయరవి సిబ్బందితో కలిసి పలువురు ఆం దోళనకారు లను అదుపులోకి తీసుకున్నారు. ఘటన జరి గిన పాఠశాలను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుమన్ డి పెన్నేకర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిరసనకారులు పోలీసులను తోసు కుంటూ కాలేజీ ప్రాంగణంలోకి చొరబడ్డారని, గందర గోళం సృష్టించే ఉద్దేశంతో వచ్చినట్లుగా అనిపిస్తోందని అన్నారు. గందరగోళం వెనుక ఎలాంటి దురుద్దేశం ఉన్న దీ అన్న విషయంపై సమగ్ర దర్యాప్తు చేపడతామని తెలి పారు. గాంజా విక్రయం గురించి ఎవరికైనా సమా చారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచిం చారు. వీడియో కొత్తదా పాతదా అన్నది కూడా పరిశీలిం చాల్సి ఉందన్నారు. నిరసనకు ముందస్తు అనుమతి తీసుకోలేదని, ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు ముంద స్తుగా సిబ్బందిని నియమించామని చెప్పారు. గందర గోళానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేత

అనంతపురం క్రైమ్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నగరంలోని త్రీటౌన్ కానిస్టేబుల్ నసీరుద్దీన్ మృతదేహానికి శుక్రవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. 2009లో కానిస్టేబుల్‌గా చేరారు. నసీరుద్దీన్ కు హఠాత్తుగా గుండె నొప్పి రావడంతో గమనించి ఆసుపత్రికి తరలించే లోపే మృతిచెందాడు. స్థానిక రాజీవ్ కాలనీకి చెందిన నసీరుద్దీన్ మృతదేహానికి హెచ్చెల్సీ కాలనీ సమీపంలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు ముగించారు. మృతుడికి భార్య సల్మా, కొడుకు , కూతురు ఉన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, త్రీటౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ , ఆర్ ఐ లు పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్, బ్యాచిమేట్స్, మృతుని బంధువులు, తదితరులు పాల్గొన్నారు.



నసీరుద్దీన్ మృత దేహానికి ముస్లిం స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

# వ్యాపార వర్గాలకు ఆర్టీసి శుభవార్త

## - రాయదుర్గం నుంచి విజయవాడకు రావాణా కోసం కంటైనర్ ఏర్పాటు

అనంతపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

దూర ప్రాంతాలకు తాము ఉత్పత్తి చేసే పండ్లు, ఇతర ధాన్యాలతోపాటు ఇతర సామాగ్రిని వ్యాపారస్తులకు రాయదుర్గం నుంచి విజయవాడకు కార్గో సర్వీసు (ప్రత్యేక కంటైనర్)ను అందుబా టులోకి తీసుకొచ్చినట్లు ప్రభుత్వ జిల్లా ప్రజా రవాణా అధికారి (రీజనల్ మేనేజర్) శ్రీలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. వ్యాపార వేత్తలకు సరుకు రవాణా చేసుకోవడానికి ఈ కంటైనర్ ఎంతో సౌలభ్యంగా వుంటుందన్నారు. ప్రతి రోజూ ఈ కంటైనర్ రాయదుర్గంలో బయలు దేరి కళ్యాణదుర్గం, అనంతపురం, పామిడి, తాడిపత్రి, నరసారావుపేట, గంటూరు మీదుగా విజయవాడకు చేరుకుంటుందన్నారు.

రాయదుర్గంలో మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం విజయవాడకు చేరకుంటుందన్నారు. వ్యాపార వర్గా లు , ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పార్శిల్, బుకింగ్ కోసం ఆర్టీసి డిపో ఆఫీస్‌లో లేకుంటే లాజిస్టిక్ బుకింగ్ కౌంటర్ల సంప్రదించాలని, మరిన్ని వివరాల కోసం కమర్షియల్ అధికారి (కార్గో) 7331147271తో పాటు ఆయా డిపో మేనేజర్లు 9959225863, 9959225862, 9959225855, 9959225856, 99592 25853లను సంప్రదించాలి ఆమె విజ్ఞప్తి చేశారు.




వ్యాపార వర్గాల రవాణా కోసం ఆర్టీసి ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటైనర్

# నాసిరకం నిర్మాణంతో పెచ్చులూడుతున్న పాఠశాల పైకప్పు





పైకప్పు పెచ్చులు ఊడిన దృశ్యం - పెచ్చులూడి బెంచిపై పడిన దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాసిరకం నిర్మాణంతో పాఠశాలలో పెచ్చులు ఊడి కింద పడుతుండటంతో పిల్లలు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ బి.నారాయణస్వామి, ప్రధానోపాధ్యాయుడు ఎంపిడిఓ భాస్కర్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొత్తం ఐదు తరగతి గదులకుగాను మూడు తరగతి గదులలో సీలింగ్ సరిగా లేక పెచ్చులు ఊడుతున్నాయని, వీటిలో తరగతి నిర్వాహణ ఇబ్బంది కరంగా, ఆందోళన కరంగా ఉందన్నారు. కావున అధికారులు స్పందించి వెంటనే తరగతి గదులకు మరమ్మత్తులు చేయించాలని వారు కోరారు.